నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com





కర్నూలు | నంద్యాల

ఆదివారం | 29 డిసెంబరు 2024 పేజీలు 8

## దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

- ప్రభుత్వ ఉద్యోగాలైన,రిక్రూట్‌మెంట్‌టైనా పారదర్శకంగా నిర్వహిస్తాం
- కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** పోలీసు ఉద్యోగాల నియామకంలో దళారుల మాట నమ్మి మోసపోవద్దని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. ఏ ప్రభుత్వ ఉద్యోగమైనా, రిక్రూట్‌మెంట్లు అయినా పారదర్శకంగా నిర్వహిస్తారని గుర్తించాలన్నారు. మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పోలీసు కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైనా మోసాలకు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ

మిగతా 2లో

### ప్లాస్టిక్ రహిత
# బనగానపల్లె లక్ష్యం..



మాట్లాడుతున్న బి.సి జనార్దన్ రెడ్డి

- నా బనగానపల్లె-నా ఆరోగ్యం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బిసి,నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా..
- ఇందిరమ్మ పంతం ప్లాస్టిక్ అంతం
- అందరి సహకారంతోనే ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యం
- రాష్ట్ర రోడ్డు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ప్లాస్టిక్ రహిత బనగానపల్లె లక్ష్యంగా ముందుకు వెలుతున్నామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం నాడు బనగానపల్లె పట్టణంలోనిమంత్రి క్యాంపు

మిగతా 2లో



ర్యాలీలో పాల్గొన్న బి.సి దంపతులు, కలెక్టర్, టీడీపీ నాయకులు,కార్యకర్తలు

### వైసీపీ ధర్నాలకు ప్రజల్లోనే కాదు..
# సొంత పార్టీలోనూ స్పందన కరువు

- ఛార్జీల పెంపు పాపం జగన్‌దే..
- ఉనికి కోసం ఆందోళనల పేరుతో డ్రామాలు
- నువ్వు పెంచిన విద్యుత్ ఛార్జీల పై నువ్వే ధర్నాలకు పిలుపా..
- విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదు..
- రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** వైసీపీ ధర్నాలకు ప్రజల్లోనే కాదు..సొంత పార్టీలోను స్పంద న లేదని..చార్జీలను పెంచి ఇప్పుడు ధర్నాలు అంటూ ప్రజలకు కల్లబొల్లి మాటల చెబితే ఎవరూ నమ్మరని.. ఉనికి కోసం ఆందోళనలు చేపట్టడం ఎంతవరకు సబబు అని జగన్ విధ్వంసం చేసిన విద్యుత్ శాఖను ఏపీసీఎంచంద్రబాబునాయుడు గాడినపెడుతున్నారని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శనివారం రాజ్ థియేటర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంతవరకు విద్యుత్ చార్జీలను పెంచనేలేదని జగన్మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాల కారణంగా విద్యుత్ చార్జీలు పెరిగాయన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉన్న రాష్ట్రాన్ని 2019 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్ది వైసీపీ ప్రభుత్వానికి నాటి టీడీపీ ప్రభుత్వం అప్పగించిందన్నారు. 2014 నుంచి 2019వరకు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క రూపాయి కరెంటు చార్జీలు పెంచలేదని గుర్తు చేశారు. 2019 నుంచి 2024వరకు అధికారంలో ఉన్న ప్రజలపై రూ.35వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపడమే కాకుండా

మిగతా 2లో



డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి

### గిల్లి జోల పాడటం
# జగన్‌కే చెల్లింది

- విద్యుత్తు ఛార్జీలు నాడు పెంచి నేడు ధర్నాలు చేస్తున్నాడు
- 2019-2024 మధ్యలో రూ.32వేల కోట్ల భారం వేసింది ఆయనే
- అమెరికాలోనూ అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న ఘనుడు
- డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఆగ్రహం

2లో

### 77 చెరువులను నింపడంలో
# ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం

- 108 సేవల నిక్ష్యంతో వ్యక్తి మృతి బాధాకరం..
- పొంతన లేని ఆర్ అండ్ బి అధికారుల నివేదికలు
- జెడ్పీ ఛైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డి
- కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తా
- కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు
- మైనార్టీ అధికారుల నిర్లక్ష్యం పై మండిపడ్డ ఎమ్మెల్యే గిత్త
- జడ్పీ స్థాయి సంఘ సమావేశానికి ప్రజా ప్రతినిధుల గైర్హాజరు
- 2025 - 26 జెడ్పీ సవరణ బడ్జెట్ కు ఏకగ్రీవ ఆమోదం

7లో




స్టాలిన్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి.బస్తిపాటి నాగరాజు, జడ్పీ చైర్మన్ వై.పాపిరెడ్డి

### జనవరి 1న మల్లన్న స్పర్శ దర్శనం,
# అభిషేకాలు నిలుపుదల

- శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎం.శ్రీనివాసరావు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** భక్తుల రద్దీ దృష్ట్యా అందరికి స్వామివారి దర్శన భాగ్యం కల్పించాలని ఉద్దేశంతో జనవరి 1న స్వామివారి స్పర్శ దర్శనం నిలిపివేస్తున్నట్లు శ్రీశైల దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఈవో మాట్లాడుతూ..సర్వ దర్శనం క్యూలైన్లలోని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు,భక్తులందరికీ కూడా త్వరితగతిన శ్రీస్వామివార్ల దర్శనం

మిగతా 6లో



ఈవో శ్రీనివాసరావు

# వైసీపీ ధర్నాలకు ప్రజలే కాదు..సొంత పార్టీలోనూ స్పందన కరువు

(మొదటి పేజీ తరువాయి)

రూ.1.20లక్షల కోట్ల నష్టాన్ని విద్యుత్ శాఖలో తెచ్చిపెట్టారన్నారు. గుట్టుచప్పుడు కాకుండా డిస్కంల ద్వారా ప్రజలపై భారం వేయండని ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపారన్నారు. సాధారణంగా ఈఆర్సీకి పంపిన 90రోజుల్లోపు ట్రూఅప్ చార్జీలు ఆమోదం పందాలని కాని 2024 మే వరకు ట్రూ అప్ చార్జీలను వాయిదా వేస్తూ వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈఆర్సీ నుంచి ఆమోదం పొందిన ట్రూ అప్ చార్జీలు నేడు ప్రజలపై భారంగా పడుతున్నాయని వివరించారు. ప్రతి ఏటా విద్యుత్ వినియోగం సగటున 6 శాతం పెరుగుతుందని, పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గట్టు ఉత్పత్తిని కూడా పెంచాల్సి ఉంటుందని వివరించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వీటీపీఎస్, కృష్ణపట్నం జెన్‌కో ప్లాంట్ల సామర్థ్యాన్ని విస్తరించామన్నారు. కాని జగన్ వాటిని పూర్తి చేయలేకపోయారన్నారు. అంతేకాకుండా జగన్‌రెడ్డి చేసిన పెద్ద పొరపాటు పీపీఏలను రద్దు చేయడమని, పీపీఏల రద్దు కారణంగా 8వేల మెగావాట్ల వరకు విద్యుత్‌ను ఏపీ కోల్పోవాల్సి వచ్చిందన్నారు. 8వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను సీఎం చంద్రబాబు తిరిగి అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు. కే వలం సీఎం చంద్రబాబు పేరు వస్తుందన్న అక్కసుతో జగన్‌రెడ్డి నాడు పీపీఏలను రద్దు చేశారన్నారు. పీపీఏలను రద్దు చేయడం కారణంగా విదేశీ బ్యాంకర్లు, పెట్టుబడిదారులు కేంద్రానికి ఫిర్యాదు చేశారని ఈ కారణంగా విద్యుత్ వినియోగించుకోకపోయినా డబ్బు చెల్లించాల్సి వచ్చిందన్నారు. జగన్ తన కమిషన్ల కక్కుర్తి కోసం ఎక్కువ రేటుకు విద్యుత్ కొనుగోలు చేశారన్నారు. జగన్ ఐదేళ్ళ కాలంలో కనీసం ఒక్క మెగావాట్ కూడా విద్యుత్ ఉత్పత్తి చేయలేదన్నారు. రాష్ట్రానికి జగన్ చేసినంత నష్టాన్ని ఏ రాజకీయ నాయకుడు చేయలేదని దుమ్మెత్తిపోశారు. విద్యుత్ వ్యవస్థ గురించి మాట్లాడే అర్హత జగన్ కోల్పోయారన్నారు. విద్యుత్ చార్జీలపై జగన్‌మోహన్‌రెడ్డి ధర్నాలకు పిలుపునివ్వడం మరో తుగ్లక్ చర్య అని మండిపడ్డారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాలకు పిలుపునివ్వడం విడ్డూరంగా ఉందన్నారు. నాసిరకం విద్యుత్ కొనుగోళ్ళపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని విద్యుత్ శాఖకు అందించిన సేవలకు సన్మానం చేయాలని జగన్ అంటున్నారని ప్రజలు ఇప్పటికే 11 సీట్లు ఇచ్చి జగన్‌ను ఘనంగా సన్మానించారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ళ పాలనలో పదిసార్లు విద్యుత్ చార్జీలను జగన్ పెంచారని గుర్తు చేశారు. ప్రజల్లో ఉనికి కోల్పోయిన వైసీపీ ధర్నాలు చేస్తోందని, వైసీపీ డ్రామాలను ప్రజలు నమ్మరన్నారు. ధర్నాల్లో పాల్గొనాలని జగన్ ఇచ్చిన పిలుపుకు ప్రజల్లోనే కాకుండా సొంత పార్టీలో కూడా స్పందన లేదన్నారు.

# ప్లాస్టిక్ రహిత బనగానపల్లె లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయం నుండి బి.సి జనార్ధన్ రెడ్డి బి.సి ఇందిర మ్మ దంపతుల ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా నిర్వహిం చడం జరిగింది. ప్లాస్టిక్ రహిత బనగానపల్లె లక్ష్యంగా నా బనగానపల్లె నా ఆరోగ్యం పేరుతో నిర్వహించిన ఈ ర్యాలీలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, ఎస్పీ అదిరాజ్‌సింగ్ రాణా పాల్గొన్నారు. వీరితోపాటు పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, అన్ని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీలో కలిసి నడిచారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ తన సతీమణి బి.సి ఇందిరమ్మ ఈ కార్యక్రమం ప్రారంభించిన తొలినాళ్లలో ఎంత వరకు దీన్ని తీసుకెళ్లగలమనే ఆలోచన ఉన్నప్పటికీ ఆమె ఎంతో పట్టుదలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల్లో అవగాహన తీసుకురావడం ప్రతి మహిళకు ఎంతో స్ఫూర్తి దాయకమని మంత్రి బి.సి అన్నారు. ఏది ఏమైనా ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల సహకారం అవసరమని తెలిపారు. అందుకే మండీ మర్చంట్ అశోషియేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం పెట్టినప్పుడు దాన్నెంతో గొప్పగా సహకరిస్తామని మాట ఇవ్వడం జరిగిందని తెలిపారు. రెండున్నర నెలలుగా బి.సి ఇందిరమ్మ , టంగుటూరి శీనయ్య అందరూ కలిసి ఉద్యమాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లారని చెప్పారు. అలాగే స్కూల్స్, కాలేజీలకు వెళ్లి సహకరించినప్పుడు వారంతా స్వచ్ఛందంగా ముందుకు వస్తామని తెలిపారు. మురికి కాల్వలు ప్లాస్టిక్‌తో నిండిపోయి రోడ్లపైకి మురికి నీరు ప్రవహిస్తుందని మళ్లీ అదే పరిస్థితి నెలకొందని మన ఇంటి మాదిరిగానే మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనే తపనతోపాటు సామాజిక బాధ్యత ఉండాలన్నారు. నేడు స్వచ్ఛా భారత్ పేరుతో ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛా ఆంధ్రప్రదేశ్ పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రస్తుతం ప్లాస్టిక్



ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రి బి.సి,కలెక్టర్ , ఎస్పీ

క్యాన్సర్‌కు కారణ భూతంగా మారిందని ఎక్కడో ఒకచోట క్యాన్సర్ అనే మాట వినేవాళ్లం నేడు అనేక కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. ప్లాస్టిక్‌ను నిర్మూలించడం ద్వార ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా బి.సి ఇందిరమ్మ మాట్లాడుతూ నా బనగానపల్లె నా ఆరోగ్యమే లక్ష్యంగా ప్లాస్టిక్‌పై అవగాహన కోసం నిర్వహించిన కార్యక్రమాల ద్వార నేడు చాలా మంది విద్యార్థుల్లో మార్పు కనిపిస్తుందన్నారు. ఏ స్కూలుకు వెళ్లినా విద్యార్థుల నుండి మంచి స్పందన వస్తుందని తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్‌వంటి వ్యర్థ పదార్థాలన్నింటిని ఆవులు, గేదెలు వంటి జంతువులు సైతం చనిపోయే పరిస్థితి నెలకొందన్నారు. నేడు విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధిన బారిన పడే అవకాశం ఉందన్నారు. కాబట్టి ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి క్లాత్ కవర్లు, బ్యాగులు వంటి వాటిని వినియోగించాలని సూచించారు. ప్రతి నెలకి ఒక్కో ఇంట్లో ఒక కేజి ప్లాస్టిక్ వస్తుందని ఒక బనగానపల్లెలోనే 12వేల నుంచి 17వేల ఇళ్లు ఉన్నాయని ప్రతి నెల దాదాపుగా 5టన్నుల ప్లాస్టిక్ బనగానపల్లె పట్టణంలో వస్తుందన్నారు. వ్యాపారులు కూడా ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని బనగానపల్లెలో సహజ సిద్ధంగా మొక్కజొన్న పీచుతో తయారు చేసిన కవర్లు అందుబాటులో ఉన్నాయని వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. చెత్తను కాల్వలో పారవేయవద్దని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

# దళారుల మాటలు నమ్మి మోసపోకండి

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులు వారికి కేటాయించిన నిర్ణీత సమయాల్లో మాత్రమే ఉదయం 5గంటల నుంచి 10గంటలలోపు కర్నూలు ఏపీఎస్పీ-2బెటాలియన్‌లోని చేరుకోవాలన్నారు. అభ్యర్థులకు హాజరు కావాల్సిన తేదీ, సమయంకు సంబంధించి హాల్‌టికెట్లను ఆన్‌లైన్‌లో ఉంచడం జరిగిందన్నారు. 4వతరగతి నుంచి 10వతరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లను తప్పనిసరిగా తీసుకరావాలన్నారు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడుతుంటే తమకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

# టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



సీసీరోడ్డుకు భూమి పూజ చేస్తున్న టీడీపీ నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని మండల టీడీపీ కన్వీనర్ నజీర్ చిన్నమరివీడు టీడీపీ నాయకులు అన్నారు. చిన్నమరివీడు గ్రామంలో శనివారం ఉపాధి హామీ నిధులు రూ.30 లక్షలతో సీసీరోడ్డు డ్రైనేజి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామాంలో సీసీ రోడ్డుసమస్య లేకుండా చేస్తామని ప్రతి వీధిలోని సమస్యలను పరిష్కరిస్తామని టీడీపీ నాయకులు ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు నెలలలోపే గ్రామంలో సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతాలబడేసా, శ్రీనివాసులు, షేక్రావలి, రమేష్నాయుడు, ఉసేన్, తిమ్మారెడ్డి, రాజేష్, పెద్దయ్య, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్‌ల సంఘం

# జిల్లా అధ్యక్షునిగా పులిశేఖర్



పులిశేఖర్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పులిశేఖర్‌ను జిల్లా సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

# ఎస్సీ కుల గణన తప్పుల తడకగా నమోదు

**ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాడిపోగు నవీన్‌మాదిగ**

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః**

వెల్దుర్తి మండలంలో ఎస్సి కుల గణన తప్పుల తడకగా నమోదు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాడిపోగు నవీన్‌మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం తహశిల్దార్ కార్యాలయానికి చేరుకొని ఏపి ఎమ్మార్పిఎస్ నాయకులతో కలిసి డిప్యూటి తహశిల్దార్ గురుస్వామిరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం దాదిపోగు నవీన్‌మాదిగ మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఎస్సి కులాల జాబితాలో వెల్దుర్తి 2వ సచివాలయం పరిధిలో ఇంకా అనేకమంది మాదిగ కులస్తుల పేర్లు జాబితాలో నమోదు కాలేదని, అందువల్ల మాదిగల జనాభా తక్కువ చూపించే ప్రయత్నం కొంతమంది అధికారులు చేస్తున్నారన్నారు. అలాగే నమోదులో కూడా అనేక తప్పులు ఉన్నాయని, వాటిని సరిచేసి, తప్పుగా నమోదు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కన్వీనర్ ఎల్లకృష్ణ, నాయకులు తిరులోకేష్, ఎల్లరాముడు, రామాంజి, హరిలు పాల్గొన్నారు.

# గిల్లి జోల పాడటం జగన్‌కే చెల్లింది

**డోన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో విద్యుత్తు చార్జీలు పెంచి ప్రజాగ్రహానికి గురై పదవి నుంచి దిగిపోయిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కారణంగా ప్రజలపై విద్యుత్తు భారం పడిరదని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన శనివారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ విద్యుత్తు చార్జీలు పెంచిన ఆయన నేడు ఆయనే ధర్నాలు చేయడాన్ని చూస్తుంటే గిల్లి జోల పాడటం మాదిరిగా ఉందని మండిపడ్డారు. తన మొండి వైఖరి, కక్ష సాధింపు చర్యల కారణంగానేప్రజలపై విద్యుత్తు భారం పడిరదని ఆయన తెలిపారు. తాము 2019లో అధికారం కోల్పోయిన నాడు రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఇచ్చి అధికారం నుంచి తప్పుకున్నామని కోట్ల గుర్తు చేశారు. తాము పాటించిన విధానాన్ని పాటించి ఉంటే ఒక్క రూపాయి చార్జీలను కూడా మరింత మిగులు విద్యుత్తును ఇతర రాష్ట్రాకు విక్రయించే విధంగా ఉండేదని ఆయన పేర్కొన్నారు. అయితే జగన్ మూర్ఖత్వం, కక్ష సాధింపులు, అవినీతి, తన అనునూయులకు మేలు చేయడం వంటి కోసం 2019- 2024 మధ్యలో 10 సార్లు విద్యుత్తు చార్జీలు పెంచి ప్రజలపై రూ.32వేల కోట్ల మేర భారం మోపిన ఘనత దక్కించుకున్నారని ఎద్దేవా చేశారు. ఆయన అవినీతి కారణంగా అమెరికా వంటి దేశంలో రాష్ట్రం పరువును గంగలో కలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరాష్ట్రముఖ్యమంత్రిపైఅమెరికాలో పోలీసులు తమ నివేదికలో అవినీతి ఆరోపణలు చేశారంటే జగన్ ఏ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. తాము అధికారం కోల్పోయే నాటికి సౌర విద్యుత్తు ఉత్పత్తి కారణంగా మిగులు విద్యుత్తు ఉండేదని ఆయన తెలిపారు. జగన్ అధికారంలోకి రాగానే సౌర విద్యుత్తు ప్రాజెక్టులపై దాడులు చేసి విద్యుత్తు ఉత్పత్తిదారులను భయభ్రాంతులకు గురి చేయడం, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో విద్యుత్తు సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేయడం వల్ల 7వేల మెగా వాట్ల విద్యుత్తు ఉత్పత్తి కోల్పోయామని కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఆవేదన చెందారు. దీని కారణంగా ప్రజలపై రూ.32వేల కోట్ల విద్యుత్తు భారం పడటమే కాకుండా తిరిగి విద్యుత్తు లోటు పరిస్థితులు కల్పించారని విమర్శించారు. తమ ప్రభుత్వ విధానాలను కొనసాగించి ఉంటే ఈ రోజుకు మన రాష్ట్రంలో 10వేల మెగావాట్ల మిగులు విద్యుత్తు కలిగి ఉండేదని ఆయన అన్నారు. ఒక్క పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం వల్ల రూ.4,737కోట్ల విద్యుత్తు ఆదాయం కోల్పోయామని కోట్ల వివరించారు. ప్రజలపై విద్యుత్తు భారాన్ని మోపడమే కాకుండా విద్యుత్తు సంస్థలపై రూ.49వేల కోట్లు అప్పు చేసి ఒక్క విద్యుత్తు ప్రాజెక్టు కూడా నిర్మించలేకపోయారని కోట్ల విమర్శించారు. తన అవినీతి కోసం విద్యుత్తు స్మార్ట్ మీటర్ల, ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలులో వేలాది కోట్ల అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వాటి ధరలను విపరీతంగా పెంచి కొనుగోలు చేసిన ఘనత జగన్‌దేనన్నారు. హైదరాబాదు నగరంలోని కూకట్‌పల్లిలో ఉన్న 10 ఎకరాల భూమి రాష్ట్రంలో ప్రజల సొమ్మును రూ.1400కోట్లను హిందుజా సంస్థలకు ఈఆర్‌సి వద్దన్నా కట్టబెట్టారని ఆయన పేర్కొన్నారు. ఇష్టానుసారం అప్పులు చేసిన కారణంగా వడ్డీ భారం రూ.10892కోట్లుగా ఉందని ఆయన అన్నారు. అమెరికా కోర్టులో ఉన్న కేసు ప్రకారం జగన్ ప్రభుత్వంలో విద్యుత్తు అవినీతి వల్ల రూ.1750కోట్లు చేతులు మారిందని కోట్ల విమర్శించారు. ఈ అవినీతి కారణంగా సెకీతో రానున్న 30 ఏళ్ల కాలానికి ఏటా రూ.3800కోట్ల ప్రకారం సుమారు రూ.లక్ష కోట్ల భారాన్ని ప్రజలు మోయాల్సిన పరిస్థితి ఏర్పడిరదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చేసిన ఘన కార్యాలను ప్రజలు గుర్తించడం లేదని వైఎస్ జగన్ అనుకుంటే ఆయనంత మూర్ఖుడు లేడని ఎమ్మెల్యే సూర్య ప్రకాశ్ రెడ్డి వెల్లడిరచారు. జగన్ చర్యలను ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారని ఆయన తన విధానాలను మార్చుకోకపోతే మరింత నష్టపోతారని ఆయన హితవు పలికారు.

# బెల్లపు ఊట ధ్వంసం

## – కేసు నమోదు



బెల్లపు ఊటను ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ సిఐ కి షోర్‌కుమార్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నాటుసారా తయారి కేంద్రాలపై దాడులు నిర్వహించి సారా తయారికి సిద్దంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని నాగలూటి గూడెం అటవీ ప్రాంతంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ నాటుసారా తయారి కేంద్రాలపై దాడులు నిర్వహించి తయారికి సిద్దంగా ఉన్న 2700 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టామన్నారు. నాటుసారా తయారి చట్టరీత్య నేరమని సారా తయారి మానుకోవాలన్నారు. జీవనోపాధిగా సారా తయారిని ఎన్నుకోరాదని, సమాజంలో గౌరవంగా ఉండే వృత్తిని ఎన్నుకోని కుటుంబ, గ్రామ భద్రతకు సహకరించాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించి నాటుసారా తయారి, విక్రయం, రవాణ చేస్తే ఎంతటి వారైన సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో నాటుసారాను నిర్మూలించాలన్నదే తన ధ్యేయమని , అందుకు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ఎక్సైజ్ పోలీసులకు సహకరించాలన్నారు. సారాకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న వెంటనే ఎక్సైజ్ పోలీసులకు తెలిజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. సారా రహిత గ్రామాల నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ జగదీష్, ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుఖరోగాల నివారణతోనే హెఐవికి దూరం

★ యువతకు తప్పనిసరిగా అవగాహన ఉండాలి



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** హెచ్ఐవి, ఏయిడ్స్ పై యువతకు, కుటుంబసభ్యులకు అవగాహన కచ్చితంగా ఉండాలని విజయమహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల ఆచారి, ప్రాజెక్టు మేనేజర్ దేవేంద్రలు సూచించారు. శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్ కాలనీ మైదానం సమీపంలో హెచ్ఐవి వ్యాదిపై సమాచార కేంద్రన్ని నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సుఖవ్యాదులు పట్ల అప్రమత్తగా ఉండాలని ఎప్పటికి అప్పుడు వైద్యుల సలహాలతో వారిచ్చిన చికిత్సలు తీసుకుని జాగ్రత్త పడితే హెచ్ ఐవి, ఏయిడ్స్‌కు దూరంగా ఉంటారన్నారు. ముఖ్యంగా శృంగారంలో కండోం ఉపయోగం వల్లకూడా వ్యాది సోకకుండా ఉంటుందన్నారు. ఎమ్మిగనూరు ప్రాంతంలో హెచ్ఐవి సోకిన వారు చాలా మంది ఉన్న విషయం వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఎస్తేరమ్మ, హసీనా, బ్రహ్మయ్య, మంజూ, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా ఆగిపోయిన అంగన్‌వాడీ భవనం



చిన్నహ్యాట గ్రామంలో నిర్మాణ దశలోనే ఆగిపోయిన అంగన్‌వాడి భవనం ఇదే

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద మండల పరధిలోని చిన్నహ్యాట గ్రామంలో అంగన్‌వాడి నూతన భవన నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయింది.దింతో గ్రామంలో పక్క భవనం లేక పూరీ గుడిసెలో అంగన్‌వాడి కేంద్రాన్ని నిర్వహించే పరిస్థితి నెలకొంది.గుడిసే వర్షా కాలంలో కారుతుండడంతో సరుకులు నానిపోతున్నాయి. బాలింతలకు,పిల్లల బోధనకు చాలా ఇబ్బందికరంగా మారింది. నూతన భవన నిర్మాణ దశలో ఆగిపోయినా దాన్ని పూర్తీ చేయలేకపోతున్నారని గ్రామ ప్రజలు చెప్పారు.బాలియలు,పిల్లల దృష్టిలో ఉంచుకుని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఆగిపోయిన భవనాన్ని వెంటనే పూర్తీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆర్ జంబులదిన్నె గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్ జంబులదిన్నె గ్రామంలో 519 మంది రైతులకు చెందిన 1604 ఎకరాలు, వెంగంపల్లె గ్రామంలో 519 మంది రైతులకు చెందిన 2324 ఎకరాల పొలాన్ని రీ సర్వే చేయాల్సి ఉందని అన్నారు. రైతులు భూ సంబంధమైన సమస్యల కోసం వీఆర్‌వోలను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో లక్ష్మి చెన్నప్ప, మండల సర్వేయర్ విజయలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# కోవెలకుంట్లలో రెవెన్యూ సదస్సు



సదస్సులో అర్జీలను స్వీకరిస్తున్న తహశీల్దార్

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని 1వ సచివాలయం పరిధిలో రెవెన్యూ సదస్సును శనివారం ఇన్‌చార్జ్ తహశీల్దార్ పవన్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి భూ యజమానులు తమ సమస్యలను అర్జీల ద్వారా తహశీల్దార్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సమస్యలన్నింటిని పూర్తి స్థాయిలో విచారించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పుల్లయ్య, విఆర్ఓలు ఓబులేసు, సుజాత, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్ స్పాట్

## మహిళ అదృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం సమ్మతగేరి గ్రామానికి చెందిన కురువ యల్లప్ప భార్య కురువ నాగమ్మ (59) అదృశ్యం అయిందని శనివారం కుటుంబ సభ్యులు తెలిపారు.ఆమేకు మతిస్థితిమితం సరిగ్గా లేకపోవడంతో 14 రోజుల నుండి కనబడడంలేదని చెప్పారు.చాలా చోట్ల గాలించిన ఆచూకి లభించలేదని చెప్పారు. ఎక్కడైన ఆకనబడితే 998909581,7675960434 నె,బర్లకు పోన్ చేసి చెప్పాలని కోరుతున్నారు.

## ఆర్థిక సమస్యలతో వృద్ధ రైతు ఆత్మహత్య

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** మండలంలోని లింగాపురం గ్రామంలో ఓ వృద్ధ రైతు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతూ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన చిమ్మె నడిపి మారెన్న (70) అనే వృద్ధ రైతు శుక్రవారం క్రిమి సంహారక మందు సేవించడంతో చికిత్స నిమిత్తం ఆత్మకూరులోని వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కోలుకోలేక శనివారం మృతి చెందాడు. మృతునికి 7 ఎకరాల పొలం ఉంది. దాదాపు రూ. 10 లక్షల వరకు అప్పులు చేసినట్లు తెలిపారు. పిల్లల చదువులు, ఇంటి నిర్మాణం, పంటల సాగు కోసం అప్పులు చే యగా పంటలు పండకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ ఉమారాణి సంఘ టనా స్థలానికి వెళ్లి పరిశీలించి బంధువులతో మాట్లాడారు. మృతుని కుమారుడు చిమ్మె ఆలెన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు ఏఎస్సై బాబా ఫక్రుద్దీన్ తెలిపారు.

## వైయస్ఆర్‌సిపి నాయకుడు మృతి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** మండలంలోని ఎర్రగుంట్లపల్లె గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు ఎం.రామసుబ్బారెడ్డి శనివారం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. ఆయన మృతి పట్ల వైయస్ఆర్‌సిపి మండల నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో పెయింటర్ మృతి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని హెచ్ కైరవాడి, పెద్దనేలటూరు గ్రామాల మధ్య ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర పెద్దనేలటూరు గ్రామానికి చెందిన పెయింటర్ కీళ గోరంట్ల (25) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పెద్దనేలటూరు గ్రామానికి చెందిన గోరంట్లకు భార్య శృతి, రెండళ్ల కుమారుడు ఉన్నారు. పెయింటింగ్ పని చేస్తు జీవనం సాగించేవాడు. అయితే గోరంట్ల గత కొన్ని నెలలుగా గోనెగండ్లలోని మద్దిలేటి అనే పెయింట్ వ్యాపారి దుకాణంలో పెయింటర్ గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరే గోనెగండ్ల కు వచ్చాడు. పరిచయస్తుల వివాహం జరుగుతుండటంతో వివాహ నానికి హజరై సాయంత్రం తిరిగి తన స్వంతగ్రామానికి తన ద్విచక్రవాహనంలో బయలు దేరాడు. హెచ్ కైరవాడి నుంచి పెద్దనేలటూరుకు వెళ్లే దారిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర తోట సమీపంలో తాను వెలుతున్న ద్విచక్రవాహనం ముందు టైర్ పగిలి పోయింది. దీంతో వాహనం పై ప్రయాణిస్తున్న గోరంట్ల తనకు తాను ఎగిరి రోడ్డు పై పడటంతో తల కు తీవ్రగాయాలయ్యాయి. రక్తస్రావం జరిగింది. రక్తం ఎక్కువగా పోవడంతో గోరంట్ల అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే అక్కడ పరిసరాలలో ఉన్న వారు చికిత్స నిమిత్తం కోడుమూరు కు తీసుకువెలుతుండగా మృతి చెందినట్లు తెలుసుకొని స్వంతగ్రామానికి వెనుతిరిగారు. భార్య శృతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొమ్ము చెరువు ఆంజనేయస్వామి గుడి దగ్గర చెట్టుకు వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై సునీల్ కుమార్ శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు కర్నూల్ టౌన్ గీతా నగర్కు చెందిన ఉప్పరి శివన్న (వయస్సు 57) తండ్రి లేట్ జమ్మన్న అను అతను మానసిక స్థితి సరిగ్గా లేక ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడని వెళ్లిపోయిన తను కొమ్ము చెరువు ఆంజనేయ స్వామి గుడి దగ్గర చెట్టుకు ఉరి వేసుకున్నాడని మృతుడి భార్య ఉప్పర పార్వతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# ప్రజా ఉద్యమాలకు నాంది కమ్యూనిజమే

- మహిళా కార్మికులకు చీరల పంపిణీ చేసిన దాత ఎద్దుల మహేశ్వరరెడ్డి
- ఘనంగా రెండో రోజు సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలు



**కోడుమూరు, మేజర్ న్యూస్ :** పేద,బడుగు,బలహీన వర్గాల పక్షాన అనునిత్యం వారి సమస్యలపై గొంతు ఎత్తి చాటుతూ అహర్నిశలు పోరాటాలు సాగించే పార్టీ సిపిఐ అని, ప్రజా ఉద్యమాలకు నాంది కమ్యూనిజమేనని శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రధాన సేవకుడు ఎద్దుల మహేశ్వరరెడ్డి అన్నారు. సిపిఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రధాన సేవకుడు,దాత ఎద్దుల మహేశ్వరరెడ్డి మహిళా కార్మికులకు అరుణ వర్ణం (ఎరుపురంగు) చీరలను పంపిణీ చేశారు. శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం సాయంత్రం పట్టణంలోని స్థానిక వెల్దుర్తి రోడ్డు నందు ఉన్న ఎద్దుల నారాయణరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ,నాయకులు రాజు,శేషుకుమార్,మద్దూరు రాముడు,ఏఐఎస్ఎఫ్ రంగస్వామిల ఆధ్వర్యంలో పసుపు–కుంకుమ కింద వందమంది మహిళా కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది.సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాలలో భాగంగా ఎద్దుల మహేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులు ఎద్దుల సుజాతమ్మ, ఎద్దుల మల్లేశ్వరమ్మల చేతుల మీదుగా మహిళా కార్మి కులకు ఎరుపు రంగు చీరలు పంపిణీ చేశారు. పసుపు –కుంకుమ కింద కార్మిక మహిళలకు ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రావణిరెడ్డి, శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు లలితమ్మ, జిల్లా మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు విజయభారతి,శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎద్దుల మహేశ్వరరెడ్డితో పాటు మహిళా సభ్యులు తదితరులు హాజరయ్యారు. దాత ఎద్దుల మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు, కార్మికులకు అండగా నిలుస్తూ,ప్రజా సమస్యలపై అహర్నిశలు పోరాడే ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. సిపిఐ పార్టీ వందేళ్ళ ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. శతజయంతి ఉత్సవాల్లో తనకు భాగస్వామ్యం కల్పించినందుకు ఆయన పార్టీ నాయకులకు కృతజ్ఞత లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ మహిళా సభ్యులు పరిమళ,గీతమ్మ,గుంతకంటి రాఘవేంద్రమ్మ, సుజాతమ్మ, యశస్విని, పద్మావతి, శ్రీలత, ఎద్దుల సూర్యరెడ్డి, పెనుమాడ రాజశేఖర్, ఎల్ఐసి తిమ్మారెడ్డి, ఎస్జి దామోదర్, మధు, వేణుగోపాల్, గంగాధర్, వెంకటేశ్వరరెడ్డి, విజయ సారథి, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు దూల్ల భాస్కర్, గడ్డం నాగరాజు,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మధు,హమాలి కార్మిక సంగం నాయకులు బజారి, సుంకన్న, కృష్ణ, బజారి, ఏడుకొండలు, నాగరాజు, అంజి, రాముడు, మహిళా కార్మికులు పార్వతమ్మ, సులోచనమ్మ, సువర్ణమ్మా, తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్‌లో వైసీపీకే పట్టు...

# టీడీపీ కౌన్సిలర్లకు చెక్‌పెట్టు

- కౌన్సిల్‌లో ఇంకా కొనసాగుతున్న వైసీపీ హవా
- టీడీపీ కౌన్సిలర్ల రోదన కౌన్సిల్‌కే పరిమితం


కౌన్సిల్‌లో టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల వాదనలు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం వచ్చి ఆరునెలల పాలనలో రాష్ట్రంలో ఎన్నో మార్పులు తీసుకుని వచ్చినా ఇంకా అక్కడక్కడ వైసీపీ పాలన కొనసాగుతూనే ఉందని చెప్పవచ్చు. శనివారం నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కమిషనర్ నిరంజన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. వైసీపీ కౌన్సిలర్ల చేతుల్లోనే ఉందని చెప్పవచ్చు. ఇప్పటి వరకు వైసీపీ చెప్పిందే వార్డుల్లో జరుగుతుండడంతో టీడీపీ కౌన్సిలర్లు తలలుపట్టుకుంటున్నారు. కౌన్సిల్‌లో వైసీపీకే పట్టు...టీడీపీ కౌన్సిలర్లకు చెక్‌పెట్టే విధంగా ఉందని టీడీపీ కౌన్సిలర్ల రోదన కౌన్సిల్‌కే పరిమితం కావడంతో వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వైసీపీ, టీడీపీ కౌన్సిలర్ల మాటల యుద్ధం కొనసాగింది. గత కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు అభివృద్ధి పనులకు టెండర్లు వేసి పన్నులు ప్రారంభించని, 25శాతం మాత్రమే ఉన్న పనులను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రద్దు చేశారు. అలాగే అజెండాలో వీసీ నగర్, దేవనగర్, శ్యామ్‌నగర్, మూలసాగరం, సాయిబాబా నగర్, నౌమాన్‌నగర్, రైల్వే స్టేషన్, ఎల్ఐసీ కార్యాలయం వరకు ప్రస్తుతం ఉన్న 40అడుగుల రోడ్డును మాస్టర్ ప్లాన్ ప్రకారం 50అడుగుల రోడ్డుకు కౌన్సిల్ ఆమోదం తెలుపడంతో వాడివేడిగా వాగ్వివాదం జరిగింది. అనంతరం మెజారిటీ సభ్యుల సూచన మేరకు అంశాన్ని ఆమోదించారు. ప్రస్తుతం ఉన్న 10అడుగుల మేర పోనున్నాయని, పేదల ఇళ్లపై జాలి చూపాలని టీడీపీ కౌన్సిలర్లు మాబువలి, చంద్రశేఖర్‌లు నోరుబాదుకున్నా


మాట్లాడుతున్న వైసీపీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి

పట్టించుకోకుండా కౌన్సిల్ ఆమోదించడం చూస్తుంటే టీడీపీ పట్టుకోల్పోయిందని చెప్పవచ్చు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ దేశం సులోచన పారిశుద్య సిబ్బంది వద్ద కొందరు అధికారులు డబ్బులు అడగడం సిగ్గుచేటని కౌన్సిల్ దృష్టికి తీసుకుని వచ్చారు. మరోసారి ఇలాగే జరిగితే పేర్లు బహిర్గతం చేయాల్సి ఉంటుందని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ప్రోటోకాల్ నిబంధనలు కౌన్సిల్ సభ్యులకు ఉండా లేదా అని కౌన్సిల్ సభ్యులు అడగడంతో కమిషనర్, కౌన్సిల్ సభ్యుల మధ్య కాసేపు ప్రోటోకాల్ వివాదం సాగింది. మాస్టర్‌ప్లాన్ అమలయ్యే ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఇళ్లు కట్టుకొనే వారికి


కౌన్సిల్‌లో సమస్యను చెబుతున్న టీడీపీ కౌన్సిలర్ మాబువలి

అనుమతులు ఇచ్చి ఇబ్బందులు పెట్టొద్దని కౌన్సిలర్ పురందర్ కోరారు. అనుమతులు ఇచ్చేది మనమే పడగొట్టేది మనమే అన్న విధంగా లేకుండా ఎవరికి నష్టం కలిగించవద్దని అన్నారు. మూడు నెలలుగా రెండు బంకులు అడ్డంగా ఉన్నాయని కౌన్సిల్ దృష్టికి తెచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కౌన్సిలర్ అడిగిన ప్రశ్నకు అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారులపై చైర్‌పర్సన్ మాబున్నీసా అసహనం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా కౌన్సిల్ సమావేశం ఎప్పటి మాదిరిగానే అరుచుకోవడం మరలా కలుసుకోవడం అన్న చందంగా ఎవరి దారి వారు చూసుకున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి కౌన్సిల్ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు.

## విద్యుత్ ఛార్జీలపై వైసిపి ధర్నా చేయడం సిగ్గుచేటు



మాట్లాడుతున్న వీరభద్ర గౌడ్

**ఆలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలపై వైసీపీ నాయకులు ధర్నా చేయడం సిగ్గు చేటని ఆలూరు టీడీపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు.శనివారం ఆలూరులో టిడిపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో పదుల సార్లు విద్యుత్ చార్జీలను పెంచిన వైసిపి ప్రభుత్వం ఇప్పుడు ధర్నా చేయడం సిగ్గుచేటు అన్నారు.అలాగే విండ్ పవర్,సోలార్ తదితర కంపెనీలతో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలపడానికి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు.నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మంత్రి నారా లోకేష్ ఎనో కంపెనీలు తెచ్చారన్నారు.సమావేశంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్,రాంనాథ్ యాదవ్,సాగునీటి సంఘం అధ్యక్షులు నగర దోన కిష్టప్ప,తిమ్మయ్య, రవి యాదవ్,సర్పంచ్ మోహన్ రాజ్,మోకా మల్లయ్య, రామాంజి,జలందర్ లు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న ఎంపిడిఓ వరలక్ష్మి


బాధితురాలికి 3 వేలు అందిస్తున్న ఎంపిడిఓ వరలక్ష్మి

**హాలహర్వి, మేజర్ న్యూస్:** హాలహర్వి మండలం కామినేహాళ్ గ్రామానికి చెందిన ప్రతాప్,మల్లమ్మ దంపతుల కుమార్తె కిందపడి కాలు విరగడంతో చికిత్స చేయించుకోవడానికి డబ్బులు లేకపోవడంతో ఎంపిడిఓ వరలక్ష్మి దృష్టికి రాగా తన వంతుగా రూ.3 వేల సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శనివారం టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్,మాజీఎంపిటిసి ఉమాకాంత్ స్వామి,ఈ ఓఆర్డీ ల సమక్షంలో బాధితురాలికి 3 వేలు నగదు అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రిని సన్మానించిన కెసి కెనాల్ కమిటీ చైర్మెన్


మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నూతనంగా ఎన్నికైన కెసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మెన్ బన్నూరు రామలింగా రెడ్డి శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర న్యాయ శాఖ, మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చాబోలు ఇలియాస్, తులసీశ్వర్ రెడ్డి, ఒంటివెలగల భాస్కర్ రెడ్డి, కొట్టాల శివనాగి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శనిత్రయోదశి పూజలు


తైలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు కల్చర్, మేజర్‌న్యూస్:** నగరంలోని సంకల్‌బాగ్‌లో ఉన్న హరిహర క్షేత్రంలో శనివారం శనిత్రయోదశి సందర్భంగా శనేశ్వరస్వామికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి తైలాభిషేకం నిర్వహించారు. పూజారి రంగస్వామి ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు డి.వి.రమణ, ఇల్లూరు రమణ, సింహాద్రి రమేష్, డి.జగదీష్, ఎస్‌జి.మహబలేశ్ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రితో భేటీకి విద్యార్థులకు అద్భుత అవకాశం

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో భేటీ కావడం కోసం పరీక్షా పే చర్చ విద్యార్థులకు అద్భుతమైన అవకాశమని జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష పే చర్చ 2025 నమోదును జిల్లా విద్యాశాఖ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి తో బేటి కావడం కోసం విద్యార్థులు ముందుగా వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ అవకాశం విద్యార్థులకు ఉపాధ్యాయులకు మాత్రమే కలదని అన్నారు, జనవరి 8వ తేదీ ఎడిషన్ పరీక్ష పే చర్చ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆరవ తరగతి నుండి 12వ తరగతి చదువుతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానిస్తుందని, పరీక్షలు అంటేనే విద్యార్థులకు భయం కలుగుతుందని ఆ భయాన్ని పోగొట్టేందుకే ప్రధానమంత్రి విద్యార్థులతో సమావేశమై వారికి సలహాలు సూచనలు ఇస్తూ విద్యార్థులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే కార్యక్రమమే పరీక్ష పే చర్చ అని తెలిపారు. ముందుగా ఎంఈఓ బిర్లా ఓపెన్ మైండ్స్ పాఠశాలలో జరుగుతున్న మ్యాచ్ డే సెలబ్రేషన్ లో పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ మోడల్స్ ను పరిశీలించి అభినందించారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారి ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ పరీక్ష



పే చర్చకు రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయని ఈ పరీక్ష పే చర్చా కార్యక్రమంలో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ అధికారిక వెబ్సైట్, innovateindia1.mygov.i/ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రాణేష్ కుమార్ మాట్లాడుతూ 14వ తేదీ నుంచి ఇప్పటిదాకా ఆన్లైన్లో 9.72 లక్షల మంది విద్యార్థులు, 1.01 లక్షల మంది ఉపాధ్యాయులు, 24289 మంది తల్లిదండ్రులు, రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆన్లైన్ తెలుస్తుందని ఇంకా 25 మంది విద్యార్థులకు చివరి అవకాశం కలదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గౌరీ నందన్ రెడ్డి, మద్దిలేటి,వెంకటేశ్వర్లు, అనిత,రాజీవ్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న దృశ్యం

ఎంపీడీవోపై

## దాడి చేయడం దారుణం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా గాలివీడు మండల ఎంపీడీవోపై దాడి చేయడం దారుణమని కల్లూరు మండల ఎంపీడీవో జీఎన్ఎస్.రెడ్డి అన్నారు. దాడిని వ్యతిరేకిస్తూ శనివారం కల్లూరు మండల ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఫ్రీ హోల్డ్ భూముల పత్రాలు పరిశీలించండి : ఆత్మకూరు ఆర్డీవో

**బండి ఆత్మకూరు రూరల్ , మేజర్ న్యూస్ :** బండి ఆత్మకూరు మండలం వ్యాప్తంగా ఉన్న ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్ రు.భూముల కు సంబంధించిన రైతుల దగ్గర ఉన్న పట్టాలను, ఆధారాలను పరిశీలించి జతపరచాలని ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి వీఆర్వోలకు దిశానిర్దేశం చేశారు.శనివారం మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక సచివాలయంలో తహసీల్దార్ పద్మావతి, మండల సర్వేయర్ పర్వీన్, వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో నాగజ్యోతి మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించిన సరైన పత్రాలను గుర్తించి జతపరచాలని సూచించారు. రైతుల దగ్గర ఉన్న డి పట్టాలు పాసుపుస్తకాలు ఇతర ఆధారాలను నిశితంగా పరిశీలించి రికార్డ్ చేయాలన్నారు.ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించిన పక్కా సమాచారాన్ని కలిగి ఉండాలని వీఆర్వోలకు సూచించారు అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆర్డీఓ



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో నాగజ్యోతి

నాగజ్యోతి మాట్లాడుతూ గ్రామాలలో రైతుల భూ సమస్యలకు రెవెన్యూ సదస్సులలో పరిష్కారం లభిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శనివారం జరిగిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో 14 దరఖాస్తులు వచ్చినట్లు తాసిల్దార్ పద్మావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రెహమాన్ వీఆర్వోలు గ్రామ సర్వేలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దస్తగిరి స్వామి ఉరుసు


పూజలందుకుంటున్న దస్తగిరిస్వామి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కోటికొండ గ్రామంలో శనివారం దస్తగిరిస్వామి ఉరుసు భక్తిశ్రద్ధలతో ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని గుర్రంపై ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో స్వామిని ఊరేగిస్తున్న సమయంలో ప్రజలు తమ ఇళ్ల వద్ద స్వామికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ప్రజలు జెండాలతో ఊరేగింపు దస్తగిరిస్వామి దర్గా వద్దకు వెళ్లి కుల,మతాలకు అతీతంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తుగ్గలి ఎస్ఐ క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# అమీనాబాదులో జోరుగా ఉపాధి హామీ పనులు


పనులు చేస్తున్న కూలీలు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో ఉపాధి హామీ పనులు జోరుగా సాగుతున్నాయి. దీంతో గ్రామంలోని పలువురు వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పనులకు వెళ్లి జీవనోపాధి పొందుతున్నారు. ఫీల్డ్‌అసిస్టెంట్ సతీష్‌గౌదరి కూలీలకు పనులు కల్పిస్తున్నారు. దీంతో కూలీలు ప్రతిరోజు పనులకు వెళ్లడంతో వారానికి రూ.1,500లదాకా ఒక్కొక్క కూలీకి వేతనం అందుతోంది. ఈ పనులను ఏపీవో హేమసుందర్, టెక్నికల్ అసిస్టెంట్ జిసి.రామాంజనేయులు పర్యవేక్షిస్తూ కూలీలకు సూచనలు, సలహాలు ఇస్తుండటంతో కూలీలు పనులను నాణ్యతతో చేపడుతున్నారు. గతంలో కంటే ప్రస్తుతం కూలీలకు పనులు చేసిన వెంటనే వారి ఖాతాలకు వేతనాలను అధికారులు జమ చేయడంతో కూలీలు పనులకు వెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారు.

## ఎంపీడీవో పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా గాలివీడులో ఎంపీడీవో పై దాడి చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు కార్యాలయ సిబ్బందితో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అధికారులపై దాడి చేయడం సమంజసం కాదని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.నల్లబ్యాడ్జీలను ధరించి విధులను నిర్వహించారు.

# సి.పి.డబ్ల్యూ.ఎస్ స్కీంను తనిఖీ చేసిన ఆర్డీవో

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాల్వబుగ్గ గ్రామంలోని సి పి డబ్ల్యూ ఎస్ స్కీంను కర్నూల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కే సందీప్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. ఈ స్కీం ద్వారా కాల్వబుగ్గ,కాల్వ, సోమయాజుల పల్లె, ఓర్వకల్లు, హుస్సేనాపురం, తిప్పాయపల్లె, గ్రామాలకు మంచినీటి సరఫరా జరుగుతున్నదని ఈ స్కీమ్ గురించి సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. ఈ స్కీం ద్వారా సరాఫర చేయనున్న మంచినీటి నాణ్యత ప్రమాణాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ విద్యాసాగర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాసులు, ఈ ఓ ఆర్ డి సుబ్బరాయుడు ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ డిఈ వి.అమల, ప్రాజెక్ట్ ఏఈ లోకేశ్వరి, పలువురు పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రాలను ఎంపీడీవో రఘునాథ్ సందర్శన



**కర్నూల్‌ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** గార్గేయపురం సచివాలయం నందు చేప ట్టిన ఆధార్ కేంద్రాన్ని ఎంపీడీవో రఘునాథ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘునాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వివిధ సర్వేల గురించి గ్రామ సచివాలయ సిబ్బందితో విచారించి, అక్కడే నిర్వహింపబడుచున్న ఆదార్ శిబిరంను పంచాయతీ కార్యదర్శిని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గార్గేయపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కర్నూలు ఆర్డీవో కే సందీప్ కుమార్ తో సిపిడబ్ల్యూఎస్, ఎస్సీ హెచ్ ఈ ఎం ఈ విజిట్ నందు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి కే అనురాధ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడపిల్లలు ఎందులోనూ తక్కువ కాదు



**కల్లూరు మేజర్ న్యూస్ :** ఆడపిల్లలు ఎందు లోనూ తక్కువ కాదని స్రవంతి హాస్పిటల్ డాక్టర్ అమృత, చైతన్య పాఠశాలలు ఏజీఎం సురేష్ అన్నారు. శనివారం శ్రీనగర్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య కె4 పాఠశాలలో ప్రిన్సిపల్ సుహాసిని ఆధ్వర్యంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా భేటీ సమ్మాన్ కార్యక్రమంపై విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా స్రవంతి హాస్పిటల్ డాక్టర్ అమృత, చైతన్య పాఠశాల ఏజీఎం సురేష్, ఆర్ ఐ రామాంజనేయులు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు తగిన గౌరవం ఇవ్వాలని బాలికలను చులకన భావంతో చూడరాదని నేడు మారుతున్న కాలంలో బాలికలు కూడా బాలురకు పోటీగా క్రీడా విద్య వైద్యం అన్ని రంగాల్లో ముందుంటున్నారని అత్యున్నత స్థాయికి చేరాలంటే మన వంతు బాధ్యతగా వారిని చైతన్య పరచాలని అమ్మాయిలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని బాలురతో పాటు బాలికలసమానత్వాన్ని ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేలా తెలియజేశారు.

# బియ్యం గోడౌన్‌లతో బుగ్గనకు సంబంధం లేదు

- బేతంచెర్ల వైకాపా నేతలు
- తనిఖీలు సర్వసాధారణమే
- బురద జల్లేందుకే కుట్ర రాజకీయాలు చేస్తున్నారు
- ప్రతిదీ బుగ్గనకు ఆపాదించడం సిగ్గుచేటు
- అక్రమ రేషన్ మాఫియా నడుపుతున్నది ఎవ్వరో ప్రజలకు తెలుసు


పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నేతలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** గత రెండు రోజులుగా బేతంచెర్ల బియ్యం గోడౌన్‌లలో అవకతవకలు అంటూ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిపై వస్తున్న ఆరోపణలను బేతంచెర్ల వైయస్ఆర్‌సిపి నేతలు ఖండించారు. అసలు గోడౌన్‌లకు బుగ్గనకు ఏ సంబంధం అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా శనివారం డోన్ పట్టణంలోని స్థానిక వైకాపా కార్యాలయం నందు బేతంచెర్ల ఎంపిపి బుగ్గన నాగభూషణరెడ్డి, బేతంచెర్ల మున్సిపల్ చైర్మన్ చలంరెడ్డి, బుగ్గన చంద్రారెడ్డిలు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ డోన్ డివిజన్‌లోని ఎంఎల్ఎస్ పాయింట్లకు బియ్యం సరఫరా చేసేందుకు రవాణా సౌలభ్యం పుష్కలంగా ఉన్న కారణంగానే బేతంచెర్లలో బియ్యం గోడౌన్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. బియ్యం గోడౌన్‌లలో ఉన్న స్టాక్‌ను అధికారులు తనిఖీలు నిర్వహించడం సర్వసాధారణమైన విషయమని, ఏవైనా లోపాలు ఉంటే అందుకు గోడౌన్ నిర్వాహకులు అధికారులకు సమాధానం చెబుతారన్నారు. అధికారులు తనిఖీలు నిర్వహించిన సమయంలో నిర్వాహకులు అందుబాటులో లేరని, ఎలాంటి వివరణ ఇవ్వకుండానే అర్థంపర్థంలేని ఆరోపణలు చేయడం సమంజసంకాదన్నారు. గత రెండు వందల సంవత్సరాల కిందటి నుంచే బుగ్గన కుటుంబం ప్రజా జీవితంలో ఉందని, ఇప్పటి వరకు వారు చేసిన ధానధర్మాలే వందల కోట్ల విలువ చేస్తాయన్నారు. బుగ్గనపై బురద చల్లేందుకే ప్రతిదీ బుగ్గనకు ఆపాదిస్తున్నారని అది సమంజసంకాదన్నారు. డోన్ నియోజకవర్గంలో అక్రమ రేషన్ బియ్యం మాఫియా ఎవ్వరి కనుసన్నలలో కొనసాగుతున్నది ప్రజలందరికీ తెలుసన్నారు. ఒక వ్యక్తిపై ఆరోపణలు చేసేటప్పుడు వారి కుటుంబ నేపథ్యం, గుణగణాలు ఏంటో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ ఎం.శ్రీరాములు, వైసిపి నాయకులు ముర్తుజావలి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం ఖాతాదారులు ఈ కేవైసీ చేయించుకోవాలి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నన్నూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఖాతాదారులు ఈనెల 31వ తేదీ లోపు సంబంధిత సచివాలయాల్లో తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని నన్నూరు సహకార సంఘం సీఈఓ జి సత్యనారాయణ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలోని నన్నూరు కేతవరం పూడిచెర్ల మీదివేముల లద్ది పల్లె బైరాపురం ఉయ్యాలవాడ ఉప్పలపాడు గ్రామాలకు చెందిన రైతులందరూ 31వ తేదీ లోపు ఈ కేవైసీ చేయించుకోవాలని వయసు చేయించుకోవడం వలన ప్రభుత్వ రాయితీలు లభిస్తాయని ఈ కేవైసీ చేయించుకొని రైతులకు ఓటు హక్కు కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు. కావున రైతులందరూ గమనించవలసిందిగా తెలిపారు.

### అభ్యంతరాలు ఉంటే
# తెలియజేయండి

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఎస్సీ కుల జాబితాలోని కులము ఉప కులముల పై అభ్యంతరాలు ఉంటే ఈనెల 31వ తేదీ లోపు గ్రామ సచివాలయ పరిధిలోని రెవెన్యూ అధికారికి, ఇతర మార్పులకు సంబంధించి డిజిటల్ అసిస్టెంట్ కు దరఖాస్తు అందజేయవలసిందిగా ఎంపీడీవో శనివారం తెలిపారు. గతంలో ఎస్సీ కుల గణన సర్వే ద్వారా గుర్తించిన జాబితాను ఈనెల 26వ తేదీ నుండి ప్రతి గ్రామ సచివాలయంలో పొందపరచడం జరిగినదని ఆయా గ్రామ సచివాలయ పరిధిలోని సంబంధించిన ఎస్సీ కులాల వారు అభ్యంతరాలను తెలియజేయాలని తెలిపారు. ఈ అభ్యంతరాలను 26- 12 -2024 తేదీ నుండి ఆరు ఒకటి 2025వ తేదీ వరకు గ్రామ రెవెన్యూ అధికారులు ఆర్ఐ మండల తహసిల్దార్ ద్వారా పరిశీలించబడి పదవ తేదీ ఫైనల్ కుల జాబితాను ఆమోదించి ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు.

### ఉరుకుందు ఈరన్న కొట్టాలలో
# సిసి రోడ్లు వేయండి

**ఆలూరు, మేజర్ న్యూస్:** ఆలూరు పట్టణంలో ఉన్న ఉరుకుందు ఈరన్న కొట్టాల లో సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలనికాలనీ వాసులు ఎంపిడిఓ కు వినతిపత్రం అందించారు. శనివారం ఆలూరు ఎంపిడిఓ కార్యాలయం నందు ఎంపిడిఓ కు కాలనీ వాసులు వీరేష్, హనుమంతమ్మ, కైరున్, అల్లాబు,సత్యమ్మ, ఫరీదా, రామాంజినమ్మ, బండారి లింగమ్మ, ఈశ్వరమ్మ విన్నవించారు.ఏ ప్రభుత్వం వచ్చినా కాలనీ చుట్టుపక్కన రోడ్లు వేస్తారు కానీ మా గల్లీ లో రోడ్డు వేయడం లేదని తెలిపారు.కావున అధికారులు కాలనీలో రోడ్లు వేయించాలని వారు కోరారు.


ఎంపిడిఓ కు వినతిపత్రం అందిస్తున్న కాలనీ వాసులు

# ఆలయఅభివృద్ధి కి కృషిచేస్తాం

### దేవస్థాన నూతన క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యేగౌరు చరితారెడ్డి, టీటీడీ మెంబెర్ మల్లెల రాజశేఖర్



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** కాల్వబుగ్గ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల జిల్లాటీడీపి అధ్యక్షుడు,టీటీడీ బోర్డు కమిటీ సభ్యుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కాల్వబుగ్గలో వెలసిన బుగ్గ రామేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ఈవో మద్దిలేటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్ పాల్గొన్నారు. ముందుగా ఆలయ మర్యాదలతో వారికి ఆలయ ఈఓ, ప్రధాన అర్చకులు కల్లే లక్ష్మి నారాయణ శర్మ స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని గత ప్రభుత్వంలో ఆలయాన్ని అభివృద్ధి చేయలేదని కూటమి ప్రభుత్వంలో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని అదేవిధంగా రానున్న శివరాత్రి మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరి సహకారాలు ఉండాలని అన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో మరుగుదొడ్ల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసులు ,టిడిపి నాయకులు గోవిందరెడ్డి, బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మణరావు,పాలకొల్లు సుధాకర్ రెడ్డి,నన్నూరు విశ్వేశ్వర్ రెడ్డి, పెద్ద స్వామి,రాంభూపాల్ రెడ్డి,లక్ష్మీకాంతరెడ్డి, మధు, రామచంద్రుడు, కాజా,సర్కార్, శివుడు, రాజన్న, మేడం రామాంజనేయులు,వివిధ గ్రామాలకు చెందిన పలువురు టిడిపి నాయకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ.తిమ్మారెడ్డి



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ.తిమ్మారెడ్డి

**సి.బెలగల్ క్రైమ్ న్యూస్ :** సి.బెలగల్ మండలంలో శనివారం ఎస్ఐ. తిమ్మారెడ్డి వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించి పేపర్స్ ను పరిశీలించారు. అందులో భాగంగా ఎస్ఐ. తిమ్మారెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనందారులు వాహన నడిపేటప్పుడు తప్పనిసరిగా ఏల్మెంట్ దరించాలన్నారు. వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ తప్పని సరిగా వాహనం వెంట ఉండాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి మనుషులను ఎక్కించుకోరాదని సూచించారు, ఎవరైనా ద్విచక్ర వాహనదారులు అధికస్పీడ్ తో అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు కలిగించినచో అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈతనిఖీలో ఎస్ఐ వెంట పోలీసు సిబ్బంది గజేందర్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూమిపై అభ్యంతరం ఉంటే తెలుపగలరు..ఎమ్మార్వో శ్రీనివాసులు



**మిడుతూరు, మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల పరిధిలోని పీరుసాహెబ్ పేట గ్రామంలోరెడ్డి వారి వంశస్థులు దాదాపుగా వంద సంవత్సరాల క్రితం దేవతామూర్తులై నఈశ్వరుడు,ఆంజనేయుడు, శ్రీరామచంద్ర స్వాములు వారికి దేవాలయ అభివృద్ధికి దాదాపుగా 10 ఎకరాల 75 సెంట్ల భూమి ని రెడ్డి గారి వంశస్తులైన వీరారెడ్డి శివరా మిరెడ్డి, దేవాలయం పేరిట 1930 డాక్యు మెంట్ నెంబర్ 383/163,1451/223, 1942 లో దేవాలయం పేరిటరిజిస్టర్ చేయి ంచారు. అయితే ఆ ఆలయం శిధిలావస్థకు చేరుకోవడంతో రెండున్నర సంవత్సరం కిందట మళ్లీ పునరుదించారు. ఆ ఆలయ భూములను కొందరు ఆన్లైన్లో దేవాలయం పేరిట నమోదు చేశారు. రెడ్డివారి గంగా ధర్ రెడ్డి పేరు మీద 1.33 సెంట్ల భూమి నీతొలగించి దేవాలయం పేరిట నమోదు చేయాలని కొందరు మ్యుటేషన్ చేశారు.దానిపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని తహసిల్దార్ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన వెలుబడింది. దీనిపై అభ్యంతరాలు ఉంటేరెడ్డి వారిశివగంగా ధర్ రెడ్డి అనే వ్యక్తి తహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాల ని ఎమ్మార్వో ఆఫీస్ వారు కోరుచున్నారు. ఆ ఆలయ భూమి గతంలో దేవాలయం పేరిట రెడ్డివారి వంశస్థులు కొంత ఆన్లైన్లో నమోదు చేయించారు .కావున రెడ్డివారి శివగంగాధర్ రెడ్డి డాక్యుమెంట్స్ తీసుకురా వాలని ఎమ్మార్వో పత్రికలప్రకటన ద్వారా కోరారు.

## తెలుగు పండిట్ శ్రీనివాస రెడ్డిని సత్కరించిన "మండలి"

**తెలుగు రచయితల సభలో "అన్నెం"కు సత్కారం**



**నంద్యాలటౌన్,మేజర్న్యూస్:** నంద్యాల పట్టణంలో రెండు దశాబ్దాలుగా అనేక సాహితీ కార్యక్రమాలకు సమన్వయకర్త గా వ్యవహరిస్తూ తెలుగు భాషాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న తెలుగు పండిట్ అన్నెం శ్రీనివాస రెడ్డిని తెలుగు రచయి తల సంఘం గౌరవాధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయ గజిటెడ్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షులు కెవి కృష్ణయ్యలు అభినందించి సత్కరిం చారు.శనివారం విజయవాడ కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభల సందర్భంగా శ్రీనివాస రెడ్డి సేవలను వారు ప్రశంసించారు.తెలుగు భాషలో సృజనాత్మక రచనలతో రచయితలు రేపటి తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు.కథలు, కవితలు, కథానికలు, నాటికలు, చర్చలు అవధానాలు తదితర సాహితీ ప్రక్రియల ద్వారా తెలుగు భాషాఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడానికి కృషి చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## హైందవ శంఖారావంను పూరిద్దాం..దేవాలయాలను కాపాడుకుందాం



మాట్లాడుతున్న విహెచ్పి జిల్లా అధ్యక్షులు చంద్రమౌళీశ్వరరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :**ఆంధ్ర ప్రదేశ్లోని హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి లక్ష్యంగా నిర్వహిస్తున్న హైందవ శంఖారావంకు ప్రతి ఒక్క హిందువు తరలి వచ్చి శంఖానాదాన్ని పూరించాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు చంద్రమౌళీశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం పట్టణంలోని విహెచ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కబంధ హస్తాల నుంచి హిందువులు దేవాలయాలను నిర్వహించుకొనే విధంగా దేశవ్యాప్తంగా జాతీయ ఉద్యమం ప్రారంభమైందని హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తి లక్ష్యంగా హైందవ శంఖారావంకు తరలిరావాలన్నారు. ఈనెల 5వ తేదీ విజయవాడలోని గన్నవరం సమీపంలో ఉన్న కేసరపల్లి గ్రామంలో లక్షలాది మంది హిందువులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హైందవ శంఖారావం రవాణా ప్రముఖ్ రాంప్రసాద్ మాట్లాడుతూ బ్రిటీష్ వాళ్లు 1897లో ప్రవేశపెట్టిన ఎండోమెంట్ చట్టాన్ని ఇప్పటికి అవలంభించడం సరికాదని తిరిగి రాజకీయ కబంధ హస్తాల నుంచి హిందువులే నిర్వహించుకొనే విధంగా దేవాలయ హుండీలో వేసిన కానుకలు హిందూ దేవాలయాలకే ఖర్చు పెట్టే విధంగా చేసుకొనే విధంగా పోరాటాలు చేయాలన్నారు. దేవాలయ ప్రాంగణాల్లో వ్యాపారాలు చేసే వారు హిందువులే ఉండాలని, అలాగే కమిటీల్లో హిందువులే ఉండాలన్నారు. దేవాలయాలపై దాడులు, సాధుసంతులపై చేసే దాడులు, గోవులను వధించడం వంటి వాటిపై కఠిన చట్టాలని చేయాలన్నారు. 4వ తేదీ రాత్రి పట్టణంలోని ప్రతి వీధి నుంచి ఒక వాహనం బయలుదేరుతుందని దాదాపు 100కు పైగా వాహనాల్లో విజయవాడకు బయలుదేరుతాయన్నారు. తమ వాహనాలకు ఒక టోకెన్ ఇవ్వబడుతుందన్నారు. శేషసాయి, రామాంజనేయులు, సంగ శ్రీనివాసులు మాట్లాడుతూ హైందవ శంఖారావంకు ప్రతి హిందువు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. వాహనాలలో వచ్చే వారికి ప్రతి టోల్గేట్ దగ్గర ఎటువంటి రుసుం చెల్లించనక్కరలేదని తెలిపారు.

# విద్యుత్ ఛార్జీల భారం మాజీ ముఖ్యమంత్రి జగన్‌దే



ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ (ఫైల్ ఫోటో)

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** కరెంటు ఛార్జీల పెంపు పాపం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్దేనని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియఅన్నారు .శనివారం ఆమె ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ నిన్న ఆళ్లగడ్డలో మాజీ ఎమ్మెల్యే కరెంటు చార్జీల పెంపు గురించి ర్యాలీ చేస్తూ ఏడి ఆఫీస్ లో వినతి పత్రం ఇవ్వడం అనేది చాలా ఆశ్చర్యకరంగా ఉందన్నారు.వైసిపి ప్రభుత్వం లోనే కరెంటు చార్జీల పెంపు తొమ్మిది సార్లు పెంచడం జరిగిందని మళ్లీ మీరే ఈరోజు కరెంటు చార్జీలు పెంపు గురించి మాట్లాడుతుంటే చాలావింతగా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు ఇప్పటికైతే పెంచలేదని రాబోయే రోజుల్లో కూడా పెంచదన్నారు.సూపర్ సిక్స్ పథకాల అమలు చేయలేదంటూ మాట్లాడుతున్నారనీ గెలిచిన ఆరు నెలల్లోనే ఉచిత గ్యాస్ సిలిండర్ ఇవ్వడం ఒక్కటి , ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ,మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది అన్నారు.వైసీపీ ప్రభుత్వ హయం లో రహదారులు దారుణంగా దెబ్బతిన్నాయి అని కూటమి అధికారంలోకి వచ్చినా తరువాత గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ అనే పేరుతో కొన్ని వేల కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందని పనులు ప్రారంభమయ్యా అన్నారు . వైసీపీ హయాంలో గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయని సర్పంచులకు తెలియకుండానే పంచాయితీ నిధులు పక్కదారి పట్టించారనీ ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే వేల కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రహదారులు డ్రైనేజి నిర్మూలన పనులను చేపట్టిందని సంక్రాతి లోపు పూర్తి అయ్యేలాగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను అప్పులపాలు చేసిన ఏకైక మొట్టమొదటి ప్రభుత్వం ఏదంటే అది వైసిపి ప్రభుత్వంఅని ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో నడిపే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం తెలుగుదేశం ప్రభుత్వమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# జనవరి 1న మల్లన్న స్పర్శ దర్శనం, అభిషేకాలు నిలుపుదల

(మొదటిపేజి తరువాయి..)

కల్పించేందుకు వీలుగా గతంలో వలనే ప్రస్తుతం కూడా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. శ్రీస్వామివారి ఆర్జిత గర్భాలయ అభిషేకాలు,ఆర్జిత సామూహిక అభిషేకాలు కూడా నిలుపుదల చేసి అలాగే ఉదయాస్తమానసేవ, ప్రాతఃకాలసేవ,ప్రదోషకాల సేవలు కూడా నిలుపుదల చేయడం జరిగిందనీ ఈవో పేర్కొన్నారు.

**మహా శివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన ఈవో :** ఫిబ్రవరి 19 నుండి మార్చి వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.ఈ ఉత్సవాల నిర్వహణకుగాను వివిధ విస్తృత ఏర్పాట్లను శ్రీశైల దేవస్థానం కల్పిస్తుంది.ఇందులో భాగంగా ఆయా ఏర్పాట్లను, పలు పార్కింగు ప్రదేశాలు,ఆరు బయలు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఈవో శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ..గంగాధర మండపం నుంచి నంది గుడి వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా భక్తులు సేద తీరేందుకు తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ షెడ్లలలో గ్రీన్ మ్యాట్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా పార్కింగు ప్రదేశాలలో అక్కడక్కడా గల బండరాళ్లు మొదలైనవాటిని వెంటనే తొలగించి తగిన విధంగా చదును చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.పార్కింగ్ ప్రదేశాలు,వాటి పరిసరాలన్నీ కూడా శుభ్రంగా ఉండేందుకుగాను అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు.అన్ని పార్కింగ్ ప్రదేశాలలో కూడా మంచినీటి సదుపాయం,తాత్కాలిక విద్యుద్దీకరణ పనులు చేపట్టాలని నీటిసరఫరా,ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆదేశించారు.వీలైనంత మేరకు అన్ని ప్రదేశాలలో కూడా తాత్కాలిక శౌచాలయాలను కూడా ఏర్పాటు చేయాలన్నారు.ఏనుగుల చెరువుకట్టను సుందరీకరించే పనులకు తగు ప్రణాళికలు రూపొందించి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు.ఈ సుందరీకరణ వలన ఆలయం వెనుక భాగమంతాకూడా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు.ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో హేమారెడ్డి మల్లమ్మ మందిరం సమీపంలోని యాంపీ థియేటరులో కూడా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి.ఎం. మురళీబాలకృష్ణ,ఎం. నరసింహారెడ్డి,పారిశుద్ధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి,సివిల్,ఎలక్ట్రికల్ విభాగపు ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు,పి. చంద్రశేఖర శాస్త్రి,పి.వి.సుబ్బారెడ్డి, సంబంధిత సహాయ కార్యనిర్వహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి పార్కింగ్ ప్రదేశాలను పరిశీలిస్తున్న ఈవో

# వసతి గృహంలో మరమ్మత్తులు చేపట్టండి..ఎస్ఈ. నాగరాజు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** రూ. 3.00 కోట్ల వ్యవయంతో చాగలమర్రి నుండి చిన్నవంగలి గ్రామానికి రహదారి నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు నంద్యాల జిల్లా పంచాయితీ రాజ్ ఎస్ ఈ నాగరాజు తెలిపారు. ఆయన శనివారం మండలంలోని చిన్నవంగలి గ్రామంలో ఉన్న ఎస్సి బాలుర సంక్షేమ వసతి గృహ భవనాన్ని, విద్యార్థుల వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంక్షేమ వసతి గృహం 30 సంవత్స రాల క్రితం నిర్మించడంతో పై కప్పు పెచ్చులుడి అక్కడక్కడ పాక్షికం గా తిబ్బతిన్నదన్నారు. అయిన భవనానికి చెందిన గోడలు, స్లాబు చాలా బాగున్నాయని ఇంకా కొన్ని సంవత్సరాల పాటు నిరాటంకంగా ఉపయోగించుకోవచ్చన్నారు. ఈ భవనానికి పైకప్పుకు లోపలి వైపు, బయటి వైపున 1 ఇంచి సిమేంటు ఫ్లోరింగ్, గోడలకు ఉన్న పాత ప్లాస్టరింగ్ను తోలగించి కొత్త ప్లాస్టరింగ్ చేపట్టాలని, అలాగే స్నానపు గదులకు, మరుగుదోడ్లకు కొత్త తలుపులు ఏర్పాటు. నీటి సరఫర, మేయిన్ గేటు ఏర్పాటు తదితర మరమ్మత్తులు చేపట్టాలని వాటికి సంబంధించిన ఏస్టిమేషన్లు తయారు చేయవలసినదిగా స్థానిక పిఆర్ ఏఈ కొండారెడ్డిని ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో చాలా కాలంగా పెండింగు లో ఉన్న చిన్నవంగలి నుండి క్రిష్ణంపల్లె గ్రామానికి రహదారి నిర్మా ణానికి సుమారు రూ. 15.00 లక్షలతో ప్రతిపాధనలు ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. అనంతరం ఎర్రోజిఎస్ పథకం ద్వారా5చిన్నవంగలి, పెద్దవంగలి గ్రామాలలోనిర్మిస్తున్న, నిర్మాణాలు పూర్తైన సిసి రోడ్లను పర్యవేక్షించారు.ప్రభుత్వం నుండి మంజూరు ఉత్తర్వులు వచ్చి వెంటనే చాగలమర్రి నుండి చిన్నవంగలి గ్రామ రహదారి నిర్మాణా న్ని చేపడతామన్నారు. ఆయన వెంట పిఆర్ డిఈ వెంకటరెడ్డి, ఏఈ కొండారెడ్డి, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఆనిల్ కుమార్. సందీప్ తదితరులు ఉన్నారు.



వసతిగృహమును పరిశీలించిన ఎస్ఈ నాగరాజు

# హంద్రీనీవా ద్వారా చెరువులకు నీటిని నింపాలి

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆస్పరి మండలంలో అన్ని చెరువులకు హంద్రీనీవా ద్వారా చెరువులకు నీటిని నింపాలని ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్ర పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, వేదావతి ప్రాజెక్టును ఆస్పరి మండలానికి వర్తింప చేయాలని, పేద ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు నిర్వహించి భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపసి రైతు సంఘం మండల కార్యదర్శి రంగన్న, గ్రామ శాఖ కార్యదర్శి చంద్ర, రామాంజిని, సీపీఐ నాయకులు సురేష్, వీరన్న, అర్జున్, నాగేంద్ర, సూరి, భాష, వెంకటేష్, భీమన్న, రంగస్వామి, వీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## పాత కార్మికులనుకాదని కొత్తవారి నియామకానికి తాము వ్యతిరేకం

**ఆళ్లగడ్డ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో స్పష్టం చేసిన వైకాపా కౌన్సిలర్లు**
**-ఏడవ అజెండాను మినహాయించి మిగతా వాటికి ఆమోదం**



చైర్మన్ కు వినతి పత్రం అందజేస్తున్న వైకాపా కౌన్సిలర్లు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో పాత కార్మికులను కాదని వారి స్థానంలో కొత్తవారిని నియమించేందుకు తాము అంగీకరించమని వైకాపా కౌన్సిలర్లు స్పష్టం చేశారు. శనివారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీలోని సమావేశ భవనంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ రామలింగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో వైకాపా కౌన్సిలర్లు అన్ని అంశాలకు ఆమోదం తెలిపి పాత కార్మికుల స్థానంలో కొత్తవారిని నియమించే ఏడో అంశానికి అంగీకరించమని తెలియజేస్తూ మున్సిపల్ కమిషనర్ కిషోర్ కు వినతిపత్రంఅందజేశారు. అత్యవసరంగా కౌన్సిల్‌లో శేఖర్ ప్రశాంత్ అనే వారిని రోజువారి వేతనం కింద నియమించాలని మున్సిపల్ అధికారులు సభ దృష్టికి తేగా అందుకు కౌన్సిలర్లు అభ్యంతరం చెప్పారు. ముందుగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న పాత కార్మికులను యధావిధిగా ఉద్యోగంలో కొనసాగించిన తర్వాత కొత్తవారిని నియమించుకోవాలని సూచించారు. ఉన్నవారిని తొలగించి కొత్తవారిని నియమించాలన్న ప్రస్తావన సరికాదన్నారు. నాలుగు నెలలుగా మున్సిపాలిటీ కార్మికులకు జీతాలు ఇవ్వలేదని వెంటనే జీతాలు ఇవ్వాలని కమిషనర్ ను కోరారు. కమిషనర్ స్పందిస్తూ నిబంధనల మేరకు నడుచుకుంటామని తెలియజేశారు. చైర్మన్ రామలింగారెడ్డి టేబుల్ అజెండా ద్వారా అవోపా భవనానికిసంబంధించి పన్ను వేయుటకు సమావేశంలో ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు మాదం మరియమ్మ నాయిబ్ రసూల్, కౌన్సిలర్లు గుంటూ రు సుధాకర్ రెడ్డి హుస్సేన్ భాష, వరాలమ్మ, రాధమ్మ, సింగం భాగ్యలక్ష్మి,డాక్టర్ సుధామణి, వరప్రసాద్ రెడ్డి, నరసింహులు, బద్రి సుధామణి, చిట్టి బోయిన వెంకటసుబ్బమ్మ, అంబటి స్వరూప, కోఆప్షన్ సభ్యులురమేష్‌గౌడ్, మున్సిపాలిటీ అధికారులు బాలస్వామి, టిపిఓ వాణి, తదితరులు పాల్గొన్నారు.

## కులసర్వే జాబితాలో తప్పులను సవరించుకోండి

**-మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పి.నాగరాజు**



మండల ఏమార్పీస్ అధ్యక్షుడు పి.నాగరాజు

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలంలో జరుగుతున్న షెడ్యూల్ కులాల సామాజిక సర్వే జాబితాలో తప్పులను సవరించుకోవాలని శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పి.నాగరాజు తెలిపారు. మండలంలో ఈనెల 26 నుండి 31 వరకు జరుగుతున్న షెడ్యూల్ కులాల సామాజిక సర్వే జాబితాను సంబంధిత గ్రామ పంచాయతీ సచివాలయంలో పొందుపరిచారు. కావున జాబితాలో తమ తమ కులం, పేర్లు వంటి సమాచారం యొక్క తప్పులను సరిచేసుకునే వెసలుబాటు వున్నందున ఈనెల31 లోపు జాబితాలో వున్న తమ పేర్లను చెక్ చేసుకోవాలని అందులో తప్పులున్నటైతే సంబంధిత గ్రామ పంచాయతీ సచివాలయం సిబ్బందికి అభ్యంతరాలను తెలిపి సవరించుకోవాలని, లేని పక్షంలో ఇప్పుడు సర్వే జాబితాలో పేరుతో ఏకులంతో నమోదు కబడిందో అదే పేరు, కులం తో నీయొక్క షెడ్యూల్ కులాల స్వరూప్యం మారి మీ కుటుంబానికి మీ కులం నుండి వచ్చే లబ్ధి కోల్పోయే అవకాశం ఉంది. అందుకు ప్రతి షెడ్యూల్ కులాల వారు వెంటనే కుల సర్వే జాబితాలో తప్పులను గుర్తించి సవరించుకోవాలన్ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పి.నాగరాజు తెలిపారు.

## సీఏ ఫలితాల్లో ప్రతిభ చూపిన పెద్దకడబూరు విద్యార్థి

**పెద్దకడబూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెద్దకడబూరుకు చెందిన భరత్ కుమార్ అనే విద్యార్థి సీఏ (చార్టర్డ్ అకౌంటెంట్) ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. గురువారం విడుదల చేసిన సీఏ ఫలితాల్లో 320 మార్కులతో (నేటి దినపత్రిక సూర్యలో 5వ ర్యాంకు అని పొరపాటున ప్రచురితమైనది) ఉత్తీర్ణత సాధించడంతో భరత్ స్నేహితులు, స్థానికులు, తల్లిదండ్రులైన వీరనాగమ్మ, నాగేష్‌లు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. చార్టర్డ్ అకౌంటెంట్‌లో రాణించాలన్న లక్ష్యంతో సాధన చేసిన భరత్ ను పలువురు అభినందించారు.

# భేటీ సమ్మాన్ అవగాహన ర్యాలీ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య కె4పాఠశాల విద్యార్థులు శనివారం భేటీ సమ్మాన్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సన్రిత్ హాస్పిటల్ డాక్టర్ అమృత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలకుల తగిన గౌరవం ఇవ్వాలని, బాలికలను చులకన భావంతో చూడకూడదన్నారు. శ్రీచైతన్య పాఠశాల ఏజీఎం సురేష్ మాట్లాడుతూ బాలికలలు నేటి సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. పాఠశాల ఆర్ఐ రామాంజనేయులు మాట్లాడుతూ బాలికలు అత్యున్నత స్థాయికి చేరాంటే మన వంతు బాధ్యత మనం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుహాసిని, డీన్ హుసేన్, ప్రతిమ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** రీ సర్వేలలో జరిగి పొరపాట్లను సరిచేసేందుకు రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తహసీల్దార్ కుమారస్వామి, అన్నారు. శనివారం మండల మండల పరిధిలోని తిప్పనూరు గ్రామంలో భూసర్వే గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో ఈ సభకు రైతులు, ప్రజలు పెద్దసంఖ్యలో హజరయ్యారు. గ్రామ రైతులు తమ భూములలో గతంలో సర్వేలు సక్రమంగా నిర్వహించలేదు. మాకు రావాల్సి ఉన్న భూమి ఇక తక్కువగా ఉంది అంటు కొందరు హద్దులు సక్రమంగా చూపలేదని మరి కొందరు ఇలా పలు రకాల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు

**డోన్, మేజర్‌న్యూస్ః**

వృత్తి విద్యా కోర్సుల ద్వారా భవిష్యత్తులో విద్యార్థులు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందని, స్వతహాగా ఉపాధి అవకాశాలను సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించడానికి వీలుంటుందని ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యా కోర్సు చదువుతున్న 9, 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యుత్ సబ్‌స్టేషన్‌కు తీసుకెళ్ళి స్థానిక ఆపరేటర్ వెంకటప్పనాయుడితో 33కేవి సబ్‌స్టేషన్‌కు పవర్ సప్లై 132కేవి నుండి స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ఎలా తగ్గించుకోవాలో, అదేవిధంగా 33కేవి సబ్‌స్టేషన్ నుండి 11కేవిగా, రూరల్ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ఎలా పంపిణీ చేయాలో వివరించారు. దైనందిన జీవితంలో విద్యుత్ సరఫరా ఎంతో ముఖ్యమని, మనం విద్యుత్‌ను సక్రమంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ మహేష్, అల్లిపీరా, సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకటరమణ, సుబాన్, బాబు, సుబ్బరాయుడు, మునిరాజులు పాల్గొన్నారు.

# 77 చెరువులను నింపడంలో ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం

**కర్నూల్ ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** ఈ ఏడాది వర్షాలు.. వరదలు..పుష్కలంగా ఉన్న ఉమ్మడి జిల్లాలోని 77 చెరువులు, రిజర్వాయర్లు నింపడంలో ఇరిగేషన్ అధికారులు విఫలం చెందారని జడ్పీ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తన ఒక్కరిదే కాదని.. సామాన్య ప్రజల ఆవేదనగా గుర్తు చేశారు. శనివారము కర్నూలు జిల్లా పరిషత్ మినీ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా స్థాయి సంఘ సమావేశాలను సంబంధిత అధికారులు నివేదించారు. వీటిపై జడ్పిటిసి సభ్యులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అనంతరం జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం శ్రీశైలం రిజర్వాయర్ నుంచి దాదాపు 2000 టీఎంసీల నీరు వృధా అయిన ఉమ్మడి కర్నూలు జిల్లాలో తాగు, సాగునీటి అవసరాల నిమిత్తం 6 టీఎంసీల నీరుని విలువ చేసుకోలేకపోవడం ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందన్నారు. జిడిపి కెపాసిటీ 4.1 టిఎంసిలు కాగా అందులో హంద్రీనీవా నుండి ఇప్పటి వరకు కేవలం 0.4 టీఎంసీలు మాత్రమే వదలడం ఎంతవరకు సమంజసంఅనిప్రశ్నించారు. ఇరిగేషన్ అధికారుల సమన్వయ లోపం కనిపిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు జోక్యం చేసుకొని గత సంవత్సరం చేసిన అధికారుల పనితీరును మెచ్చుకున్న చైర్మన్ ఇప్పుడు ఇలా మాట్లాడడంపై విచారం వ్యక్తం చేశారు. మేము మా నిబంధన ప్రకారం పని చేస్తున్నామని చెప్పుకొచ్చారు. 24గంటలు పని పనిచేయాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాత్రి 9 గంటలకే తలుపులు వేయడం, అత్యవసరానికి అందుబాటులో ఉండాల్సిన 108 వాహనం లేటుగా రావడం వల్ల కొలిమిగుండ్ల మండలంలో ఓ ఒక వ్యక్తి మృతి చెందాడని జడ్పీ చైర్మన్ వైద్యాధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమయానికి వైద్యులు, 108 వాహనాలు స్పందించి ఉంటే ఆ వ్యక్తి మృతి చెందేవాడుకాదని వైద్యులు తెలిపారని ఆయన అన్నారు. ఆర్ అండ్ బి అధికారుల నివేదికలు, క్షేత్రస్థాయిలో జరిగిన పనులకు పొంతన ఉండటం లేదని సంబంధిత అధికారులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల సొంత భవనాల్లో వసతులపైన ప్రతిపాదనపంపాలని సంబంధితఅధికారులకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ అధికారులు రైతులకు సరైన సమయానికి నాణ్యమైన సబ్సిడీ విత్తనాలు అందజేయలేదన్నారు. ఈ సారి సబ్సిడీ విత్తనాలు కూడా 20 శాతం మాత్రమే సబ్సిడీఇచ్చారని, గతంలోతాము 40 శాతం ఇచ్చామని, ఇలా చేస్తే రైతులకు ఉపయోగకరం లేదని, ఈసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం కర్నూలు ఎంపీ పత్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కర్నూల్ పార్లమెంటు పరిధిలో కేంద్రీయ విద్యాలయాలు లేవని, ఆదోని, కర్నూలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రతిపదను పంపితే కేంద్రంతో తాను మాట్లాడి శాంక్షన్ చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈసారి పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచాలని విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. యునాని వైద్యానికి మంచి ఆదరణ ఉందని, వైద్యాధికారులు ఆ మందులకి ప్రతిపాదనలు పంపితే కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి తెస్తామని తెలిపారు. కర్నూల్ లో క్యాన్సర్ ఆస్పత్రి పరిస్థితి ఎంతవరకు వచ్చిందని సంబంధిత అధికారుల ప్రశ్నించారు. ఫిబ్రవరి చివరి నాటికి పూర్తిస్థాయిలో సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నామని సంబంధిత అధికారులు తెలిపారు. సదరన్ క్యాంపుల్లో వికలాంగులకు తక్కువ పెర్సెంట్ వేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, ఇబ్బంది లేకుండా చూడాలనితెలిపారు. అనంతరంనందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని, సొంత భవనాలకు నిధులు మంజూరైన ఎందుకు నిర్మించడం లేదని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. మీ నిర్లక్ష్యం కారణంగా నిధులు వృధా అయ్యేఅవకాశం ఉందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులను సంప్రదించడం లేదని, ఇలానే చేస్తే ప్రజలకు నష్టం జరుగుతుందన్నారు. తాము కూడా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కొత్తపల్లి మండలంలో హాస్టల్లు, షాదికానాలు, చర్చిల సమస్యలు అధికంగా ఉన్నాయని, సంబంధిత అధికారులు వాటిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జడ్పిటిసి సభ్యులు ఆయా మండలాల్లో సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జిల్లా పరిషత్ 2025 – 26 సవరణ బడ్జెట్ను జడ్పీ డిప్యూటీ సీఈవో కే వెంకట సుబ్బారెడ్డి ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సమావేశానికి ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సభ్యులు, అధికారులు సంతాపం తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ పి దివ్య, జెడ్పి సీఈఓ జి నాసర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ కే వెంకట సుబ్బారెడ్డి, జిల్లా అధికారులు బియ్యం అండ్ హెచ్ ఓ శాంతి కళ, వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ నాగేశ్వరావు, పి ఆర్ ఈ మద్దన్న ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



స్టాలిన్ కమిటీ సమావేశానికి హాజరైన అధికారులు ప్రజాప్రతినిధులు

# ఉరుకుందుపై పోలీసుల బాధుడు అమానుషం

- ★ ఎస్ఐపై ఎస్పికి ఫిర్యాదు చేస్తాం
- ★ రైతులంటే అంత చులకనా..
- ★ కురువ కార్పోరేషన్ రాష్ట్ర ఛైర్మెన్ దేవేంద్రప్ప

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** పెద్దకడుబూరు పోలీసులు పొలం పంచాయితీకి కోసం వెల్లిన కులుంబసభ్యులతో పంచాయితీ పెట్టిన వారు ఉరుకుందు అనే పైతును విపక్షణా రహితంగా కొటంటడం పోలీస చర్యలు అమానుషం అని రాష్ట్ర కురువ కార్పోరేషన్ చైర్మన్ మాన్వీ దేవేంద్రప్ప పేర్కోన్నారు. శనివారం ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న హెచ్ మురవణి గ్రామానికి చెందిన కురువ ఉరుకుందుకు అన్నదమ్ముళ్ల మద్య నెలకున్న పొలం రస్తా పంచాయితీలో సర్దుబాటు చెయ్యడానికి చేతకాకపోతే కోర్టులను ఆశ్రయంచాలనే సలహా ఇవ్వాలి కాని , ఇలా చితకబాదడం పోలీసులకు తగదన్నారు. ఉరుకుందుకు వినికిడి సమస్య పోలీస ట్రీట్‌మెంటుతో వచ్చిందని మెరుగైన వైద్యం కోసం కర్నూలు వైద్యశాలకు రెఫర్ చేసిన సంగతి వింటేనే దారుణంగా ఉందన్నారు. పెద్దకడుబూరు ఎస్ఐ, పోలీస్ సిబ్బందిపై జిల్లా పోలీస బాస్‌కు కలిసి పిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. రైతులుగా, గొర్రెల కావరులుగా ఉన్న కురువలను కొట్టడమే కాక లక్షల రూపాయలు డిమాండ్ చెయ్యడం దారుణంగా ఉందన్నారు. చిన్నకారు రైతు 10 లక్షలు ఎక్కడి నుండి తేగలరు అని వివరించారు. ఈలాంటి పోలీసులపై చర్యలు తీసుకునే వరకు


ఉరుకుందును పరమార్శిస్తున్న కార్పోరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప

కురువ సవఘం ఆద్వర్యంలో పోరాడుతాం అని హెచ్చరించారు. ఈ సందర్భంగా కురువ సంఘం నాయకులు ఉరుకుందును పరమార్శించారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**పొలంరస్తా గొడవల్లో ఐదుగురిపై కేసు నమోదు**

మండల పరిదిలోని హెచ్ మురవణి గ్రామానికి చెంది ఉరుకుందుతో పాటు తన కుమారులు రామఖ1ష్ణ, ఈరన్న లు కలిసి పొలం రస్తా విషయంలో వీరనాగడు, శంకరమ్మలపై నానా దుర్భాషాలు ఆడి కాళ్లు, చేతులతో దాడి చేసిన నేపద్యంలో వారితో పాటు ఉరుకుందు బార్య సరోజ, రామలింగ బార్య సుజాతలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగార్జున రెడ్డి విలేఖర్లకు వెల్లడించారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
నందు ఉమ్మడి కర్నూలు జిల్లాకు ఈ క్రింది మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
కర్నూలు జిల్లా :
● గూడూరు ● నందవరం ● చిప్పగిరి ● పత్తికొండ(రూరల్) ● ఆస్పరి(రూరల్) ● కోసిగి(రూరల్) ● మంత్రాలయం ● కౌతాళం
నంద్యాల జిల్లా:
● నంద్యాల(రూరల్) ● నంద్యాల(బొమ్మలసత్రం) ● నంద్యాల(లీగల్) ● గోస్పాడు ● నందికొట్కూరు(రూరల్) ● పగిడ్యాల ● బనగానెపల్లె(టౌన్) ● బనగానెపల్లె(రూరల్) ● ఆత్మకూరు(టౌన్) ● ఆత్మకూరు(రూరల్) ● మహానంది(రూరల్) ●సంజామల ●రుద్రవరం
ఆసక్తి గలవారు ఈ క్రింది ఫోన్ నెంబరును సంప్రదించగలరు:
బ్రాంచ్ మేనేజర్‌సెల్: 9704343933.

# ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు మన్మోహన్‌సింగ్

**– మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకవచ్చి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించిన మహనీయుడు దివంగత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మన్మోహన్‌సింగ్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరని లోటు అన్నారు. రిజర్వుబ్యాంక్ గవర్నర్‌గా, ఆర్థిక మంత్రి, ఆ తర్వాత ప్రధానమంత్రిగా ఆయన దేశానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు సంస్కరణలు చేపట్టి, సంక్షోభం నుంచి గట్టెక్కించడమే కాకుండా ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత మన్మోహన్‌సింగ్‌కే దక్కుతుందని టీజీ వెంకటేష్ కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రం విడిపోతే రాయలసీమకు జరిగే అన్యాయాన్ని అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు వివరిస్తే దానికి ఆయన స్పందిస్తూ వెనుకబాటుకు


మన్మోహన్‌సింగ్‌తో టీజీ వెంకటేష్(ఫైల్‌ఫోటో)

గురైన రాయలసీమకు అన్యాయం జరగనీయమని, అప్పట్లో ఆయన హామీ ఇచ్చారని టీజీ తెలిఆపరు. రాయలసీమ అభివృద్ధికి, రాయలసీమ హక్కుల ఐక్యవేదిక కోరిన పలు డిమాండ్లను నెరవేర్చి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై తన చిత్తుశుద్ధిని మన్మోహన్ నిరూపించుకున్నారని టీజీ వెంకటేష్ కొనియాడారు. మన్మోహన్‌సింగ్ మృతితో దేశమే కాకుండా, ప్రపంచం కూడా ఒక అత్యుత్తమ ఆర్థిక వ్యక్తను కోల్పోయిందని టీజీ వెంకటేష్ అన్నారు.

# శ్రీశైల క్షేత్రం.. భక్తజన సందోహం

## భక్తుల రద్దీతో కళకళలాడిన ఉభయ దేవాలయాలు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** జ్యోతిర్లింగా క్షేత్రమైన శ్రీశైల క్షేత్రం భక్తజన సందోహంగా మారింది. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులతో ఉపాధ్యాయులు శనివారం కళకళ లాడయ్యాయి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు,మహారాష్ట్ర తదితర


క్యూలైన్లో బారులు తీరిన భక్తులు

రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైలానికి తరలించారు. వేకువజామునే పాతాళగంగలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్ల దర్శనార్థమే ఆలయ క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. దీంతో ఉచిత,శీఘ్ర,అతి శీఘ్ర క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. గంటల తరబడి ఆలయ క్యూలైన్లో నిరీక్షించి భక్తులు స్వామి అమ్మవార్లని దర్శించుకున్నారు. ఆదివారం భక్తుల రద్దీ మరింతగా పెరగనుంది.

# శిథిలావస్థ కల్వర్టుల పునర్నిర్మాణానికి చర్యలు

**– నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్రబాబు**

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలో శిథిలావస్థకు చేరిన కల్వర్టుల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన బుధవారపేటలోని పలు కాలనీల్లో పర్యటించారు. స్థానికులతో కలియ తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చేపల గుంత మైదానంలో గ్రావెల్, నడకబాట వంటి అభివృద్ధి పనులను కమిషనర్ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఉపయోగంలోకి తీసుకరావాలన్నారు. కాలువల్లో నీరు ప్రవాహానికి తక్కువ స్వామర్థ్యం ఉన్న కల్వర్టుల పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని కమిషనర్ ఆదేశించారు. కొళాయి కనెక్షన్ల కోసం రహదారులపై తీసిన గుంతలపై ప్యాక్‌వర్క్ పనులు చేపట్టాలని సూచించారు. క్రమం తప్పకుండా ప్రతి మురుగుకాలువలో పూడికతీత పనులు చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మురుగునీరు రహదారులపైకి రాకూడదన్నారు. కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి ఆహార రుచి, పరిసరాల శుభ్రతపై ఆరా తీశారు.

# మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి బి.సి



మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభిస్తున్న దృశ్యం

**బన గాన పల్లె మేజర్ ,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట వద్ద గల మినరల్ వాటర్ ప్లాంట్‌ను బి.సి.జె.ఆర్ ట్రస్ట్ ద్వార సొంత నిధులతో మంత్రి బి.సి ఏర్పాటు చేసి శనివారంనాడు ప్రారంభించడం జరిగింది. అవుకు మెట్ట దగ్గర గల ప్రజలు చాలా కాలంగా మినరల్ వాటర్‌ప్లాంట్ అందుబాటులో లేక ఇబ్బందులకు గురవుతున్నారు. వారికి శుద్ధజలాన్ని అందించాలన్న ఉద్దేశంతో మంత్రి బి.సి శనివారంనాడు మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించడం జరిగింది.

# పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేయండి


పర్యాటక అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సంబంధిత అధికారులను సూచించారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పర్యాటక మండలి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. జిల్లా టూరిజం అధికారి సత్యనారాయణమూర్తి, ఏపీటీడీసీ డివియం చంద్రమౌళి, డీఈ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ సుబ్బరాయుడు, జిల్లా ఫారెస్ట్ అధికారి నాగమునేశ్వరీ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు కొత్తగా సంతజూటూరును టూరిజం సర్క్యూట్‌గా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని టూరిజం అధికారులను ఆదేశించారు. సంతజూటూరు నుంచి ఓంకారం, వైయస్సార్ స్మృతివనం, నంద్యాల జిల్లాను కలుపుతూ టూరిజం సర్క్యూట్‌గా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అవుకు బోటింగ్‌రెస్టారెంట్ నిర్వహణకు టెండర్లు పిలిచి ఖరారు చేయాలన్నారు. చిన్న చెరువు పాత బకాయిల వసూళ్ళకు చివరిసారిగా నోటీసులు ఇచ్చి చట్ట పరంగా తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులలో బోట్లలో ప్రయాణానికి సంబంధించి 9 రకాల అనుమతులు తీసుకోవాలనే అంశాలను పరిశీలించాలన్నారు. సిద్దేశ్వరం నుంచి సోమశిల సింగోటం జాతరకు బోట్లలో వెళ్తున్నారని అనుమతులు లేని బోట్లలో ప్రయాణం చేస్తే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని నిర్వాహకులను హెచ్చరించాలన్నారు. బిలస్వర్గం, వాల్మీకి గుహలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి టూరిజం ప్రదేశాలలో గిరిజనుల ఉత్పత్తుల దుకాణాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఏడు టూరిజం సర్క్యూట్ డెస్టినేషన్‌లను వెబ్‌సైట్‌లో ఏపీటీడీసీ లింకుతో అనుసంధానం చేయాలన్నారు. గండికోట, అహోబిలం, ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌లో టూరిజం సర్క్యూట్ డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# నందీశ్వరునికి ప్రదోషకాల పూజలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** నందీశ్వరుని జన్మ స్థలమైన మహానంది పుణ్యక్షేత్రంలో నందీశ్వర అభిషేక పూజలను ఘనంగా నిర్వహించారు. పరమేశ్వరుని వాహనమైన నందీశ్వరునికి శనివారం సాయంకాలం ప్రదోషకాలంలో వేద పండితులు రవిశంకర్ అవధాని,


మహానంది క్షేత్రంలో నందీశ్వరునికి అభిషేకం చేస్తున్న దృశ్యం

నాగేశ్వర శర్మ, ఆంజనేయ శర్మ వేదమంత్రాలతో అధికారులు, భక్తులచే గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవ దేవతా ధ్యానం, పీఠ పూజ నిర్వహించారు. అనంతరం మార్గశిర బహుళ త్రయోదశి మహా ప్రదోషకాలం సందర్భంగా నందీశ్వరునికి పంచామృతాభిషేకాలు, వివిధ ద్రవ్యాలతో జలాభిషేకం, ప్రదోషకాల పూజలను ఘనంగా నిర్వహించారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలు రాళ్ల వర్షం కురిపిస్తారు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలు జగన్‌పై రాళ్ల వర్షం కురిపిస్తారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని ఉసిగొల్పడం దుర్మార్గమైన చర్య అన్నారు. జగన్ మేలు చేయకపోగా చేస్తున్న మేలును అడ్డుకోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు.